క్లుప్తంగా

సన్మానం



కోదండరెడ్డిని సన్మానిస్తున్న గడ్డం నర్సయ్య

సిరిసిల్లటౌన్: తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన కోదండరెడ్డిని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నర్సయ్య సన్మానించారు. శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన శాల్లోని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రైతు నాయకులు వెంకటేశ్వర్‌రావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత



వేములవాడఅర్బన్: వేములవాడలోని కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయంలో శనివారం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్‌గా బొడ్డు రాములుకు నియామక పత్రం అందించినట్లు తెలిపారు. అనంతరం అయనను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు వారాల దేవయ్య, తిరుమల్‌గౌడ్, బొజ్జ కనుకయ్య, కొమురయ్య, సత్యనారయణ, శ్రీనివాస్, గుమ్మడి రాజేశం, హన్మండ్లు, శంకరయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.

రుద్రంగి ఏవోగా ప్రియదర్శిని



రుద్రంగి: మండల ఏవోగా మార్క ప్రియదర్శిని శని వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మార్కెట్ యార్డులో మర్యాద పూర్వకంగా కలిశారు.

పశువైద్యశాల నిర్మాణ పనులను పూర్తిచేస్తాం

సాక్షి స్పందన

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌లో నిర్మాణంలో ఉన్న పశు వైద్యశాలను త్వరలోనే పూర్తి చేస్తామని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న ఆవునూర్ పశు వైద్యశాల నిర్మాణం రెండేళ్లైనా పూర్తి కావడం లేదనే ‘సాక్షి’లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. వారు త్వరలోనే ఆస్పత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు డీఈఈ చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

రైతులను ఆదుకుంటాం

ఎల్లారెడ్డిపేట: అకాలవర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాచర్లబొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం పేర్కొన్నారు. శనివారం కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట్ సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పొన్నాల తిరుపతిరెడ్డి, ధరావత్ గణపతి, లక్ష్మారెడ్డి, చిన్నలక్ష్మి, మర్రి నారాయణరెడ్డి, చిట్టి బాలయ్య, మేడిపల్లి రవీందర్, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీ నివాస్, రాజేందర్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోనరావుపేట: మండలంలోని మంగళపల్లి రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 30 లక్షలు మంజూరుకావడంపై హర్షం వ్యక్తంచేస్తూ గ్రామస్తులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాదవేణి బాలరాజు, మాజీ సర్పంచ్ దేవయ్య, నాయకులు సురేశ్, మల్లేశం, శేఖర్, శ్రీనివాస్, మల్లయ్య, రెడ్డి, వేణు, రాజేశం, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో శనివారం బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గ్రూప్ -1 విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు దహనం చేశారు.

బిర్యానీలో కోడి ఈక

కోనరావుపేట: చికెన్‌బిర్యానీ తిందామని తెచ్చుకున్న యువకుడు చికెన్‌తో పాటు కోడి ఈక కూడా రావడంతో అవాక్కయ్యాడు. రామన్నపేటకు చెందిన నవీన్ సిరిసిల్లలోని ఓ రెస్టారెంట్‌లో చికెన్ బిర్యానీ తెచ్చుకున్నాడు. చికెన్ బిర్యానీ పూర్తయ్యే క్రమంలో అందులో ఈక రావడంతో అవాక్కయ్యాడు.





టేస్టీ వెజ్.. స్పైసీ నాన్ వెజ్



- అగ్గువ ధరకు.. అతిథి భోజనం
- కలిసి తిందాం.. కడుపు నింపుకుందాం
- అందుబాటులో బఫెట్ హాల్స్
- ఫాస్ట్‌ఫుడ్ సర్వీసులో సిరిసిల్ల హోటళ్లు
- అన్నివర్గాల నుంచి మంచి ఆదరణ



సిరిసిల్లటౌన్: ఉరుకులు పరుగుల జీవితంలో లంచ్‌బాక్స్ తీసుకుని ఉద్యోగానికి వెళ్లడం కష్టం అవుతోందా..? మార్కెటింగ్ చేసేవారు పొద్దున్నే సద్దికట్టుకుని బయల్దేరడం ఇబ్బందికరమంటారా..? మధ్యాహ్నం మంచి లంచ్ చేద్దామనుకుంటున్నారా..? వెజ్, నాన్ వెజ్‌లో నచ్చిన ఐటం తినాలని ఉందా..? ఒకటి.. రెండు రకాలు కాకుండా పదేసి రకాల కూరలతో కడుపునిండా తినాలని అనుకునే వారికి సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని పలు హోటళ్లు ఎర్రతివాచీ పరుస్తున్నాయి. బఫెట్‌హాల్స్‌లో షడ్రుచులతో కూడిన వెజ్, నాన్‌వెజ్ వంటకాలను ఒకే ధరకు అందిస్తున్నారు. అగ్గువ ధరకు అతిథి భోజనం వడ్డిస్తున్న సిరిసిల్లోని బఫెట్‌హోటళ్లపై సండే స్పెషల్..!!

బఫెట్..కంఫర్ట్..

పెద్దపెద్ద నగరాల్లోని స్టార్ హోటళ్లలో ఏర్పాటు చేసే బఫెట్ లంచ్ మాదిరిగానే సిరిసిల్లలో ఆరోగ్యమైన భోజనాన్ని తక్కువ ధరలో అందిస్తున్నారు. మధ్యాహ్నం భోజన సమయానికి నాన్‌వెజ్, వెజ్ వంటకాలు సిద్ధం చేస్తున్నారు. వివిధ పనులు, ఉద్యోగరిత్యా పట్టణానికి వస్తున్నవారు నలుగురితో కలిసి కడుపునిండా తిని వెళ్తున్నారు. ఇక్కడ ఇంటిభోజనం రుచి దొరుకుతుంది. రూ.180మాంసాహారం, శాఖాహారంతో కలిసిన భోజనం చేయొచ్చు. వెజ్ రూ.100కు లభిస్తోంది. పదుల సంఖ్యలో కర్రీలు, బిర్యానీ, రోటీలు, అన్నం తదితరాలను వండి వడ్డిస్తున్నారు. భోజనంతో పాటు రెడీమేడ్ కర్రీలు విక్రయిస్తున్నారు. చికెన్ కర్రీ, ఫ్రై, జింజర్ చికెన్, నాటుకోడి, గ్రిల్ చికెన్, మటన్ కర్రీ, మటన్ ఫ్రై, లివర్, తలకాయ, కీమా, బోటీ, ఫిష్, పప్పు, చారు, గోకరకాయ, క్యాబేజి, టమాట, ఆలుగడ్డ, ఆకుకూరలు వంటి వెరైటీల్లో కూరలు అందుబాటులో ఉన్నాయి.

వాల్యూ ఫర్ మనీ



నేనే గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నా. బఫెట్ లంచ్ అంటే ఖరీదు ఎక్కువ అనుకున్నా. ఇక్కడ మనం తినే భోజనానికి సరిపడా డబ్బులు తీసుకుంటున్నారు. ఇక్కడ లంచ్ చేస్తే వాల్యూ ఫర్ మనీగా చెప్పుకోవచ్చు. రూములో రైస్ వండుకుంటే ఇక్కడ రూ.20కే మంచి వెజ్ కర్రీ ఇస్తున్నారు.

– సూరినేని కృష్ణ, బ్యాచ్‌లర్

ఇంటి భోజనంలా ఉంది..



నేను సిద్దిపేట నుంచి వస్తుంటా. బఫెట్ లంచ్‌ను ఆర్నేళ్లుగా తింటున్నా. ఇంటి భోజనానికి ఏమాత్రం తీసిపోకుండా ఉంటుంది. రూ.80కే ఏడు రకాల వెజ్ కూరలు, పెరుగు, చారుతో భోజనం పెడ్తుండ్రు. హోటల్‌కు వెళ్లి తిన్నట్టు కాకుండా శుభకార్యాలయాల్లో భోజనం చేసినట్టుగా ఉంది.

– మాచర్ల ప్రవీణ్, బ్యాంకు ఉద్యోగి

కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా



కస్టమర్లు ఒకేరకమైన కూరలు, రుచులు మెచ్చరు. మా వద్ద అన్నిరకాల కర్రీస్ అందిస్తాం. నిర్ణీత ధర చెల్లిస్తే కడుపునిండా భోజనం చేయొచ్చు. కస్టమర్లు నచ్చిన పదార్థాలకు చెల్లించి తినవచ్చు. సీజన్ బట్టి కూరగాయలు వండుతాం. పప్పు, ఆకు, కాయకూరలు అందిస్తాం.

– రంజిత్, బఫెట్ హాల్ నిర్వాహకుడు

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సభ్యత్వం అందిస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేవైఎం నాయకులు కోరారు. మండల కేంద్రంలో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ఇంటింటా వివరించాలన్నారు. నాయకులు గణేశ్, లస్కర్, రాజునాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను పాఠశాలకు పంపించాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం శిరీష

వీర్నపల్లి: మండలకేంద్రంతోపాటు అంబేడ్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం శిరీష మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు సమకూరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, రఘుపతి, గజాన్, స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ రాకేశ్‌గౌడ్, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ జోసెఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు



ముస్తాబాద్: బాలికలు, యువతులపై లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ప్రతినిధి ముదం లక్ష్మణ్ అన్నారు. మండలంలోని ఆవునూర్ జెడ్పీ, మండల పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. 18 ఏళ్లలోపు చిన్నారులపై ఎవరైన వేధింపులకు పాల్పడితే పోక్సో కేసులు నమోదు చేస్తారన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో మందులు కరువు



వివరాలు తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్ యువజన నాయకులు

ముస్తాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు కరువయ్యాయని బీఆర్‌ఎస్ యువజనశాఖ అధ్యక్షుడు శీలం స్వామి ఆరోపించారు. మండలంలోని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం బీఆర్‌ఎస్ యువజన నాయకులు సందర్శించారు. బీపీ, షుగర్ టాబ్లెట్లు కూడా ఇవ్వడం లేదని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కనీసం పేదలకు మందులు కూడా ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మ నోహర్, ఆది శేఖర్, జహంగీర్, నరేంద్ర చారి, కిట్టు, మహేశ్, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లపై పోలీస్ నజర్

తంగళ్లపల్లి: మండలకేంద్రానికి చెందిన ఓ వ్యక్తి విలేకరిని అంటూ స్క్రాప్ షాపుల యజమానుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ‘విలేకరినంటూ అక్రమ వసూళ్లు’ అనే శీర్షికతో శనివారం సాక్షిలో కథనం ప్రచురితం కాగా దీనిపై పోలీస్ శాఖ నజర్ పెట్టింది. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు స్క్రాప్ షాపుల యజమానులను పోలీసులు విచారించినట్టు తెలిసింది. కాగా ఈ విషయంపై ఎస్సై రామ్మోహన్ ను సాక్షి వివరణ కోరగా బాధితుల నుంచి ఫిర్యాదు రాలేదన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లికి చెందిన కామెడి నర్సారెడ్డి అనే రైతు పిడుగుపాటుతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. నర్సారెడ్డి మృతిపై నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా బాధిత కుటుంబానికి రూ.లక్ష చెక్కును డీటీ సత్యనారాయణ ద్వారా అందించినట్లు చెప్పారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ సబేరా బేగం, నాయకులు రాంరెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, గౌస్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నారాయణరెడ్డి, అంజిరెడ్డి, బాలు, దేవయ తదితరులున్నారు.

ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

సిరిసిల్ల: వేములవాడ మైనార్టీ సంక్షేమ కళాశాలలో పలు పోస్టుల భర్తీకి శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వేములవాడ మైనార్టీ సంక్షేమ కళాశాలలో టీజీటీ ఇంగ్లిష్, జీఎఫ్‌సీ (జనరల్ ఫౌండేషన్ కోర్సు) పోస్టులు ఖాళీ ఉండగా, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. మెరిట్ ఆధారంగా టీజీటీ ఇంగ్లిష్ పోస్టుకు ఆరుగురిని, జీఎఫ్‌సీ పోస్టుకు నలుగురిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా.. తొమ్మిదిమంది హాజరయ్యారు. మైనార్టీ సంక్షేమ విద్యాసంస్థల ఇన్‌చార్జి రాధాబాయి, ఓఎస్‌డీ సర్వర్ మియా, వేములవాడ మైనార్టీ సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఆర్‌ఎల్‌సీ రాజేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇచ్చే వరకు పోరాటం

సిరిసిల్ల: గ్రామ సర్పంచులుగా ఐదేళ్లపాటు ప్రభుత్వ ఆదేశాలతో పల్లెల్లో అభివృద్ధి పనులు చేశామని, బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడం అన్యాయమని తాజామాజీ సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో రెండో రోజు శనివారం జేఏసీ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగాయి. చందుర్తి, కోనరావుపేట మండలాల సర్పంచులు రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. ఈ దీక్షలకు మద్దతుగా కోనరావుపేట మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సీపీఎం జిల్లా నాయకులు రమేశ్ పాల్గొన్నారు. పల్లెల్లో సర్పంచులు వారి హయాంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించేదాకా ఉద్యమాన్ని కొనసాగిస్తామని జేఏసీ నాయకులు ప్రకటించారు. తాజా మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు గణపతి శివజ్యోతి, కోశాధికారి వన్నమనేని వేణుగోపాలరావు, జిల్లా కార్యదర్శి పడిగల రవీందర్, చల్ల నారాయణ, నర్సయ్య, తాడేపల్లి ఎల్లయ్య, బూర్గుల నందయ్య, చందుర్తి, కోనరావుపేట మండల సర్పంచులు కెంద గంగాధర్, వి.వంశీకృష్ణారావు, దేవయ్య పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్లటౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, ఉపకులాల జేఏసీ తలపెట్టిన ఆత్మగౌరవ సభ పోస్టర్లను శనివారం దళిత సంఘాల నేతలు ఆవిష్కరించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. 23న సిరిసిల్లలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

బోయినపల్లి: కరీంనగర్-సిరిసిల్ల ప్రధాన రహదారిలో కొదురుపాక ఫోర్‌లేన్ బ్రిడ్జిపై బైక్ అదుపు తప్పి వేములవాడ మండలం గుర్రంవానిపల్లికి చెందిన సంపత్ అనే యువకుడికి గాయాలయ్యాయి. సంపత్ వేములవాడ వైపు నుంచి కరీంనగర్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. ఫోర్‌లేన్ వంతెనపై బైక్ అదుపుతప్పి కిందపడిపోగా చికిత్సనిమిత్తం 108లో ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని గిద్దె చెరువు మత్తడి వద్ద చెత్త పేరుకుపోయి కాలనీవాసులు, సమీప రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువు సమీపంలో డంపింగ్ యార్డ్ ఉన్నా అక్కడ చెత్తను పోయకుండా మత్తడి ప్రాంతంలో పోయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. తడి, పొడి చెత్త కోసం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినప్పటికీ అది ఖాళీగా దర్శనమిస్తుమిస్తోంది. మత్తడి వద్ద కాకుండా డంపింగ్ యార్డు వద్ద చెత్తను పోసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి ఫోన్ నం. 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కోనరావుపేట: రామన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



తంగళ్లపల్లి: గోపాలరావుపల్లెలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్వరూప

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రామన్నపేట, ధర్మారంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించేందుకు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు, వైస్‌చైర్మన్ కాశవేణి మహేశ్, డీఎస్‌వో వసంతలక్ష్మి, డీఎం రజిత, డీటీ రవీంద్రాచారి, కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, ఎల్లయ్య, వెంగల వెంకన్న, గొట్టె రుక్మిణి, బొర్ర రవీందర్, లక్ష్మారెడ్డి, దేవరాజ్, నవీన్, అతికం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దళారులకు విక్రయించి మోసపోవద్దు

రుద్రంగి: రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం అకాలవర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం 17మందికి రూ.6.8 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఏవో మార్క ప్రియదర్శిని, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, రెవెన్యూ అధికారులు, డీసీసీ కార్యదర్శులు తర్రె లింగం, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోమర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని గోపాలరావుపల్లె, అంకిరెడ్డిపల్లెలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, సిరిసిల్ల సింగిల్‌విండో అధ్యక్షుడు బండి దేవదాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జేటోని, నాయకులు మిరాల శ్రీ నివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, తిరుపతి రెడ్డి, ఐకేపీ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని రాంరెడ్డిపల్లె, నామాపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పోతుగల్ ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి ప్రారంభించారు. వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, డైరెక్టర్లు రాగం కొమురయ్య, శ్రీకాంత్, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, కొండం రాజిరెడ్డి, కరుణాకర్, సీసీలు లక్ష్మణ్, శోభన్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ ప్రారంభించారు. సీఈవో రాజిరెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మన్ హన్మంతరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామానుజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ సబేరా బేగం అన్నారు. కిష్టంపల్లి, కిషన్‌దాస్‌పేట, రాచర్లబొప్పాపూర్, కోరుట్లపేట, సింగారం, బండలింగంపల్లి, నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సింగల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, వైస్ ఏఎంసీ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు సత్తయ్య, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, గుర్రం రాములు, రైతులు, తది తరులు పాల్గొన్నారు.

గుడి పైసలు ఎక్కడికి పోలేదు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా మంజూరైన రూ.1.80కోట్లు టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన డబ్బులు ఎటూ పోలేవని ఆలయ పునఃనిర్మాణ కమిటీ స్పష్టం చేసింది. ఆలయ అంచనా, డిజైన్‌లతో పంపిన ప్రతిపాదనల మంజూరు కోసం ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పునర్ నిర్మాణం డబ్బులు త్వరలోనే మంజూరవుతాయని తెలిపారు. నాయకులు నంది కిషన్, ననుగుల ఈశ్వర్, చందుపట్ల లక్ష్మారెడ్డి, యమగొండ కిష్టారెడ్డి, మానుక రాజుయాదవ్ టీటీడీ అధికారులు కలిశారు.

కళోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

గంభీరావుపేట: జిల్లాస్థాయి కళోత్సవంలో లింగన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి ప్రశంస పత్రాలు అందుకున్నారు. వారిని మండల విద్యాధికారి గంగారాం, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. పాఠశాలకు చెందిన రాజశేఖర్ జిల్లా స్థాయిలో రెండో బహుమతి అందుకున్నాడు. కనువిప్పు అనే నాటకం ద్వారా వృద్ధులను అనాథ వృద్ధాశ్రమంలో చేర్పవద్దని ఎనిమిదో తరగతి విద్యార్థులు రిషిక, తేజస్విని, గీతిక, సిరి చక్కని నటనతో సందేశమిచ్చారు.

ప్రజాసమస్యలు పట్టించుకోని కేటీఆర్

సిరిసిల్లటౌన్: కేటీఆర్ ఎమ్మెల్యేగా గెలిచి సిరిసిల్ల ప్రజల సమస్యలు పట్టించుకోకుండా హైదరాబాద్‌లోనే మకాం వేశారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు కోకన్వీనర్ కనిమేని చక్రధర్‌రెడ్డి విమర్శించారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఆ పార్టీ వాళ్లే అభివృద్ధి చెందారు తప్ప సామన్యులకు ఒరిగిందేమీ లేదన్నారు. దోపిడే ధ్యేయంగా పాలన సాగించిన కేటీఆర్ సిరిసిల్లలోని తన అనుయాయులతో అంతులేని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనపై సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, మాజీ జెడ్పీటీసీ యాదగిరిగౌడ్, మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మ్యాన ప్రసాద్, కాముని నళినీకాంత్ పాల్గొన్నారు.